




# కరపత్రం


SINCE 2014

బుధవారం ఏప్రిల్ 29, 2026 సంపుటి : 2 సంచిక : 198 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4




## ఫ్యూచర్ కోసమే...సిటీ నిర్మాణం

### ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక

- 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం
- ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
- అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
- గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి
- ప్రజాప్రతినధులు సిటీ కోసం కృషి చేయాలి
- మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి సిఎం రేవంత్ శంకుస్థాపన


2లో..

**హైదరాబాద్,ఏప్రిల్28 :**
ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, సింగపూర్ వంటి దేశాల్లోని అత్యాధునిక నగరాల తరహాలో, భారత్‌లోనే నాలుగో నగరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.



## మహిళా బిల్లును ఆమోదించి తీరుతాం

» 40 ఏళ్లుగా విపక్షాలు అడ్డుకుంటూనే ఉన్నాయి

» వారణాసిలో ప్రధాని మోడీ


2లో

**వారణాసి,ఏప్రిల్28 :**
పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడానికి తాము ఎంతగానో ప్రయత్నించామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కాంగ్రెస్, ఎస్పీ వంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయాల వల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా ఆగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు అభివృద్ధి చెందడం, అసెంబ్లీలు, పార్లమెంట్‌లకు రావడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని..అందువల్లే 40 ఏళ్లుగా ఈ బిల్లును అడ్డుకుంటూనే ఉన్నారని అన్నారు. తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. మహిళా రిజర్వేషన్ అమలు చేయడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారు. వారణాసిలో నిర్వహించిన సభలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడమనే మహా యజ్ఞం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నానని..అందుకు మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకునేందుకు వారణాసి వచ్చానని ప్రధాని పేర్కొన్నారు. ఈ బిల్లును తేవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని..ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని అన్నారు. సాధారణ కుటుంబాల మహిళలు పార్లమెంటు, అసెంబ్లీలకు రావాలని కోరుకున్నానని తెలిపారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం అధికారం తమ కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లపై తమ పోరాటం ముగిసిపోలేదని, చట్టాన్ని అమలు చేసే వరకు పోరాడుతూనే ఉంటామన్నారు.



### కవిత ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వలే

- కాళేశ్వరం తదితర విషయాలపై ఎందుకు దాటవేస్తున్నారు
- రైతుల గురించి బిఆర్ఎస్‌ది మొసలి కన్నీరు
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్,ఏప్రిల్28 :**
రైతు ప్రయోజనాలకు పెద్దపీట వేసింది కాంగ్రెస్ పార్టీ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఆలోచన చేయడంతోపాటు, పంటలకు మద్దతు ధర చట్టాన్ని తీసుకొచ్చిందే



### 42శాతంతో జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికలు

రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్,ఏప్రిల్ 28**
రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సోమవారం లేఖ రాశారు.

## సిసి కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

» అలాంటి పోలీస్ అధికారులను వదలం

» మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక


2లో..

**సంగారెడ్డి,ఏప్రిల్ 28 :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్ఖత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు.

## తెలంగాణ డిజిపిగా సివి ఆనంద్ ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,ఏప్రిల్28 :**
తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యూపీఎస్సీ ఎంపానెల్ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రస్తుతం సీవీ ఆనంద్ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.


2లో..

## తెలంగాణ పదోతరగతి ఫలితాల విడుదలకు ముహూర్తం ఫిక్స్



**హైదరాబాద్:**
తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేయనున్నట్లు సమాచారం. మార్చి 14 నుంచి ప్రారంభమైన ప్రధాన పరీక్షలు ఈ నెల 13న పూర్తయ్యాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తయింది. మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని ముందు నుంచి చెబుతున్నా... తాజాగా ఈనెల 29న విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది.



## చర్లపల్లి స్టేషన్ వద్ద భూమి కేటాయించండి

సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్28 :**
ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద సౌకర్యల కోసం అవసరమైన భూ కేటాయింపులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ దగ్గర రోడ్లు, పార్కింగ్ కోసం భూమి, సికింద్రాబాద్ స్టేషన్ రోడ్డు విస్తరణ గురించి లేఖలో ప్రస్తావించారు. చర్లపల్లి స్టేషన్ దగ్గర రోడ్లు ఇరుకుగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. వాటిని విస్తరించాలని కోరారు. పార్కింగ్ కోసం స్టేషన్ దగ్గర అదనంగా 5 ఎకరాల భూమి కావాలన్నారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద కూడా రోడ్లు ఇరుకుగా ఉన్నాయని.. విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం స్వయంగా వీటిపై దృష్టి సారించాలని కోరారు.



## అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్

- 70 నిముషాల్లోనే ప్రయాణం
- చంద్రబాబు విజనరీ లీడర్
- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**విశాఖపట్నం,ఏప్రిల్ 28 :**
చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

2లో..




## గూగుల్.. ఎపికి గేమ్ ఛేంజర్

- దేశానికి ఎపి డేటా గేట్‌వేగా నిలుస్తుంది
- గ్రోత్ ఇంజిన్‌గా మారనున్న గూగుల్
- 2028 నాటికి గూగుల్ సెంటర్ పూర్తి
- ఎంఓయూలతోనే కాదు..వాటిని ముందుకు తీసుకెళ్తున్నాం
- గూగుల్ సెంటర్‌కు శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు

02

**విశాఖపట్నం,ఏప్రిల్ 28:**
గూగుల్ రాక.. విశాఖకే కాదు.. ఏపీకి ఒక గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ చరిత్రలో మరచిపోలేని రోజు ఇదన్నారు. భారతదేశానికి ఏపీ..అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుంది. విశాఖలోని తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, గూగుల్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రంలో సమృద్ధిగా పెట్రోల్, డీజిల్ నిల్వలు

» అనవసర భయాందోళనలకు గురి కావద్దు

» పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



**హైదరాబాద్,ఏప్రిల్28**
రాష్ట్రనీలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా సమృద్ధిగా ఉన్నట్లు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 27 వ తేదీన డిమాండ్ ను మించి పెట్రోల్ , డీజిల్ లను 29,939 కిలో లీటర్లు సరఫరా చేసినట్లు వివరించారు. సగటున రోజుకు 5,883 కిలో లీటర్లు పెట్రోల్, 7,348 కిలో లీటర్లు డీజిల్ కు డిమాండ్ ఉండేదని ఆయన తెలిపారు. కానీ 27 వ తేదీన 11,490 కిలో లీటర్లు పెట్రోల్, 18,449 కిలో లీటర్లు డీజిల్ ను వాహనదారులకు సరఫరా చేసినట్లు తెలిపారు. సరఫరాను క్షేత్ర స్థాయి అధికారులు, పెట్రోల్ కంపెనీల ప్రతినిధులతో రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అపోహలతో పెట్రోల్, డీజిల్ ను నిల్వచేసుకోవద్దని వినియోగదారులకు పౌర సరఫరాల శాఖ కమిషనర్ సూచించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం ఏప్రిల్ 29, 2026

## 42శాతంతో జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకుని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానం ప్రకారం 42శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం బీసీలను అణచివేసేందుకు ప్రయత్నించినప్పటికీ పంచాయతీ ఎన్నికలలో 53శాతం, మున్సిపల్‌లో 68 శాతం బీసీలు గెలిచి సత్తా చాటారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై కోర్టులో ఉన్న స్టేను ఎత్తివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను ఆయన కోరారు

## సిసి కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు. రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై అక్రమ పోస్టులు పెడుతున్నారని పోలీసులకు క్రిశాంక్ ఫిర్యాదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లపై కేసులు పెట్టాల్సింది పోయి ఫిర్యాదు చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు పెట్టారని మండిపడ్డారు. నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. బెయిల్ ఇవ్వాల్సిన కేసును పాత కేసులు చూపెట్టి జైల్లో వేశారని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే కేసు పెడతారా అని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు.

## గూగుల్.. ఎపికి గేమ్ ఛేంజర్

మొదటిపేజీ తరువాయి

గూగుల్ ఏఐ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందన్నారు. టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్‌లో తుర్లవాడ పేరు మార్మోగుతుందన్నారు. టెక్నాలజీలో ఏపీ సగర్వంగా తలెత్తుకొని నిలబడుతుంది. కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది. ఏఐ డేటా సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యంతో పని చేస్తుంది. సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. ఇప్పుడు భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది. ప్రముఖ సంస్థలు విశాఖలో పెట్టుబడులకు రావడం శుభపరిణామం. గూగుల్ ఆవిష్కరణలు.. ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండూ కలుస్తున్నాయి. ఓడరేవుల వంటి రంగాల్లో పని చేస్తున్న ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ.. ప్రజలకు కమ్యూనికేషన్‌తో అనుసంధానం చేస్తున్న మరో సంస్థ ఎయిర్‌టెల్.. ఈ మూడు సంస్థలు ఎప్పుడూ నూతన ఆలోచనలు చేస్తుంటాయన్నారు. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలి. రెండు, మూడు నెలలు ముందుగానే పూర్తి చేసేందుకు సహకరిస్తాం. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తాం. భవిష్యత్‌లో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుంది. వ్యాపార నిర్వహణ ఖర్చు.. మిగిలిన నగరాలకంటే చాలా తక్కువగా ఉంటుంది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఎంవోయూలకే పరిమితం కాదు.. ముందుకు ఎలా తీసుకెళ్లాలో చూపిస్తున్నాం. పెట్టుబడులు, ఒప్పందాలే కాదు.. ప్రారంభంలోనూ ముందున్నాం అని చంద్రబాబు అన్నారు. అలాగే విశాఖకు గూగుల్ రాక ఉత్తరాంధ్రకే గర్వకారణమని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటవుతోందని తెలిపారు. విశాఖను గూగుల్ ఎంపిక చేసుకోవడం ఏపీకి గర్వకారణమని వ్యాఖ్యానించారు. గూగుల్, ఎయిర్‌టెల్ రెండూ కీలక సంస్థలని వెల్లడించారు. సెప్టెంబర్ 2028 నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తవుతుందని స్పష్టం చేశారు. అతి త్వరలో అన్నిరంగాల్లో ఏఐ సేవలు వస్తాయని వివరించారు. 60 రోజుల్లో అనకాపల్లి, విశాఖపట్నానికి గోదావరి నీళ్లు వస్తాయని చెప్పుకొచ్చారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని తెలిపారు. 2028 చివరినాటికి ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ తొలిదశ పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏఐ సిటీగా విశాఖ ఉంటుందని.. తెలిపారు. టెక్నాలజీలో దేశానికే గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ ఉందని వెల్లడించారు. పెట్టుబడిదారులే ఏపీకి భాగస్వాములని చెప్పారు. ఒప్పందాలే కాదని.. గ్రౌండింగ్ కూడా తమదే బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్

మొదటిపేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య 70 నిమిషాల్లో, చెన్నై నుంచి అమరావతికి 112 నిమిషాల్లో ప్రయాణం సాధ్యమవుతుందని వివరించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల 08 నిమిషాల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. చెన్నై నుంచి కోల్‌కతా మధ్య రైల్వే లైన్లను 4 లేన్లుగా విస్తరించే పనులు చేపడతామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

గతంలో చంద్రబాబు సైబరాబాద్ నిర్మించారని.. ఐటీ అభివృద్ధిలో సైబర్ టవర్‌ది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు. ఆయనను దేశం గర్వించే విజనరీ లీడర్‌గా కేంద్రమంత్రి అభివర్ణించారు. యువనేత లోకేశ్ ఎనర్జీ, నాయకత్వం అద్భుతమని కొనియాడారు. సమస్యల పరిష్కారంలో యువనేతలకు లోకేశ్ ఆదర్శమని పేర్కొన్నారు. తయారీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత కీలకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. 2024 నుంచి సెమీకండక్టర్ల తయారీపై కేంద్రం దృష్టి సారించిందని తెలిపారు. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖపట్నానికి రావడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 1 నుంచి విశాఖపట్నం రైల్వే జోన్‌ను నోటి÷ చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

## తెలంగాణ డిజిపిగా సివి ఆనంద్
## ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ఆయన డీజీపీగా ప్రమోషన్ పొందనున్నారు. ఈ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ నియామకం అమల్లోకి వస్తుంది. తెలంగాణ ప్రస్తుత డీజీపీ కె. శివధర్ రెడ్డి ఈనెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీస్ బాస్‌గా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఏప్రిల్ నెలాఖరులో ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవి విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కొత్త డీజీపీ ఎంపిక అనివార్యమైంది. అందుకు రాష్ట్రంలోని సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు జాబితాను ఇటీవల యూపీఎస్సీ.. రాష్ట్ర ప్రభుత్వం పంపింది. ఆ జాబితాలో 1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యా మిశ్రా ఉన్నారు. వారిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీగా ఎంపిక చేసింది.

# ఫ్యూచర్ కోసమే...సిటీ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆర్ఆర్ఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కొవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లూ హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడేటా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నగరం కాదు, ఇది రాబోయే తరాల తలరాతను మార్చే అద్భుతమన్నారు. ఈ నగర నిర్మాణం అంత సులభం కాదు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఫ్యూచర్ సిటీలో కలవాలనుకునే గ్రామాలు... గ్రామ సభల్లో తీర్మానం చేసి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల సర్పంచ్‌ల వివరాలు తెప్పించుకోవాలి. తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి.. కలెక్టర్, మంత్రికి పంపాలి. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతాం. ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతాం అని సీఎం అన్నారు. ఇకపోతే కేంద్రం దేశవ్యాప్తంగా ఏడు బులెట్ ట్రైన్లను ప్రకటిస్తే.. అందులో మూడు మన రాష్ట్రానికే రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ కేంద్రంగా ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలను అనుసంధానిస్తూ బులెట్ రైళ్లు పరుగులు తీయబోతున్నాయని చెప్పారు. కేవలం రైళ్లే కాదు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ బస్సు టెర్మినల్‌ను కూడా మనం నిర్మించుకోబోతున్నామని రేవంత్ తెలిపారు. మెట్రో, బులెట్ ట్రైన్, అత్యాధునిక బస్ టెర్మినల్.. ఇవన్నీ ఒకే చోట ఏర్పాటు కాబోతున్నాయన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లా ఒక మహా అద్భుతానికి సాక్ష్యం కాబోతోందని చెప్పారు. తాను కూడా ఈ గడ్డ నుండే ఊరికి వెళ్తాను.. అందుకే మీపై ఉన్న అభిమానంతో, ఈ ప్రాంత భవిష్యత్తు కోసం అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ లేనివాడు ఫ్యూచర్ సిటీ అంటున్నాడని కొందరు అంటున్నారు... నా మీద ఏడ్చే వారికి నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి, నేను నా పని చేసుకుంటూనే పోతా.. మీ ఏడుపే నా చెవులకు వినిపించే మధుర సంగీతం అని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహేందర్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, డిజిపి శిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బెంగాల్లో రెండోదశ పోలింగ్

### భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
### ఎన్‌ఐఎను అప్రమత్తం చేసిన ఇసి

పశ్చిమ బెంగాల్‌లో బుధవారం జరగనున్న రెండో దశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా భద్రతను మోహరించింది. రాష్ట్రంలో మొత్తం 294 శాసనసభ స్థానాలకు గాను 152 చోట్ల తొలి దశలో ఈ నెల 23న పోలింగ్ పూర్తయ్యింది. మిగిలిన 142 స్థానాల్లో బుధవారం రెండో దశ పోలింగ్ జరగనుంది. ఈ 142 స్థానాల్లో గత ఎన్నికల్లో టీఎంసీనే 123 చోట్ల విజయం సాధించగా.. భాజపా 18, ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ ఒకచోట గెలిచాయి. అయితే, పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు రాష్ట్రంలో నాటుబాంబులు లభించడం, స్వల్ప పేలుడు ఘటనల నేపథ్యంలో ఈసీ అప్రమత్తమైంది. కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం, ఓటింగ్‌కు అంతరాయం కలిగించేందుకు దుండగులు బాంబులను ఉపయోగించే ప్రమాదం ఉందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్‌ఐఎకు సూచించింది. రాష్ట్రంలో పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. దక్షిణ పరగణాలు జిల్లాలోని భాంగర్ ప్రాంతంలో ఇటీవల ఓ ఇంట్లో అనేక నాటు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన ఎన్‌ఐఏ, ముమ్మర దర్యాప్తు చేపట్టింది.

## ఆంధ్రాలో కొలిక్కి వచ్చిన పెట్రో సమస్య

### - సరఫరా యధావిధిగా ఉన్నట్లు ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రోజులుగా ఎదురైన పెట్రోల్, డీజిల్ కొరత సమస్య క్రమంగా తగ్గుముఖం పట్టింది. మంగళవారం సాయంత్రం 7 గంటల సమయానికి రాష్ట్రంలోని సుమారు 90 శాతం పెట్రోల్ బంకుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు వెల్లడించారు. సరఫరా మెరుగుపడటంతో పెట్రోల్ బంకుల వద్ద రద్దీ భారీగా తగ్గిపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సమస్యను అధికారులు నిరంతరం పర్యవేక్షించారు. ఇంధన సరఫరాను వేగవంతం చేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఈరోజు సాయంత్రం 6 గంటల వరకు వినియోగదారులకు 5,373 కిలోలీటర్ల పెట్రోల్, 8,777 కిలోలీటర్ల డీజిల్ సరఫరా చేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇదే రోజు స్టాక్ పాయింట్ల నుంచి పెట్రోల్ బంకులకు 10,402 కిలోలీటర్ల పెట్రోల్, 17,805 కిలోలీటర్ల డీజిల్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈరోజు అర్ధరాత్రి నుంచి రేపు ఉదయం వరకూ ఏపీలోని 100 శాతం బంకుల్లో పెట్రోల్, డీజిల్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుందని అధికారులు చెబుతున్నారు. పరిస్థితి మెరుగుపడటంతో అధికారులు, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

గంజాయి, డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా.. వీటి అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. మంగళవారం హైదరాబాద్ మహానగరంలో భారీ ఎత్తున డ్రగ్స్, విదేశీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీ ఎత్తున డ్రగ్స్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు పట్టుకున్నారు. స్టేషన్‌లో ఇద్దరు మహిళల నుంచి 11.4 కిలోల నిషేధిత అంఫెటమైన్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిద్దరినీ అరెస్ట్ చేసి.. విచారణ కోసం డీఆర్ఐ కార్యాలయానికి తరలించారు. స్వాధీనం చేసుకున్న ఈ డ్రగ్స్ విలువ రూ.11.40 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. సోమవారం బ్యాంకాక్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రయాణికుడి వద్ద నుంచి 6.5 కేజీల విదేశీ గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 2.15 కోట్ల ఉంటుందని తెలిపారు. డీఆర్ఐ అధికారులు ఇచ్చిన ముందస్తు సమాచారం మేరకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మాటు వేసి.. అతడిని పట్టుకున్నామని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఎవరికీ అనుమానం రాకుండా లగేజ్ బ్యాగులో దాచి విదేశీ గంజాయిని తీసుకొచ్చినట్లు తెలిసింది. స్మగ్లర్‌పై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.

## గూగుల్ ..ఎపికి గేమ్ ఛేంజర్

## పూడి శ్రీహరికి సుప్రీంలో చుక్కెదురు

### - ముందస్తు బెయిల్ నిరాకరించిన కోర్టు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటోల మార్ఫింగ్ కేసులో మాజీ సీఎం జగన్ సీపీఆర్‌వోగా పని చేసిన పూడి శ్రీహరికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు, మధ్యంతర ఉపశమనం కలిగించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ కేసులో పూడి శ్రీహరిని రిమాండ్‌కు అప్పగించాలంటూ గతంలో పోలీసులు కుప్పం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అంగీకరించలేదు. దీంతో పోలీసులు హైకోర్టును ఆశ్రయించగా.. కుప్పం కోర్టు ఆదేశాలను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ.. విచారణకు సహకరించాలని పూడి శ్రీహరిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం కుప్పం కోర్టు ఆదేశాలను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది.

## కవిత ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వలే

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో తరుగు పేరుతో రైతులను దోపిడీ చేశారని విమర్శించారు. ఏ రైతునూ కలవని కేసీఆర్‌కు తాము ఇబ్బందుల్లో ఉన్నామని చెప్పిందెవరని నిలదీశారు. సారు బయటకి రారు.. ఎవరినీ కలవరు.. అని స్వయంగా కేసీఆర్ కుమార్తె అన్నారు. రాష్ట్ర రైతులను పట్టించుకోని కేసీఆర్.. ఇతర రాష్ట్రాలకు వెళ్లి చెక్కులు ఇచ్చారని ఆమె చెప్పారు. కవిత చేసిన వ్యాఖ్యలపై సమాధానం చెప్పని కేసీఆర్.. కాంగ్రెస్‌ను తప్పు పడుతున్నారని మండిపడ్డారు. ముందు ఆమె చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల కోసం గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఏడాదికి రూ.2,800 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ ఇవాళ పంజాబ్‌ను అధిగమించింది. ఈ సీజన్‌లో కూడా 8వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం నడుపుతోందన్నారు. మసిపూసి మారేడుకాయ చేయడం బీఆర్ఎస్ నేతలకు అలవాటు. ధాన్యానికి బోనస్‌గా రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.3 వేల కోట్లు వేశాం. వరికి బోనస్ ఇవ్వాలనే ఆలోచన కేసీఆర్‌కు ఎప్పుడైనా వచ్చిందా అని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. కేసీఆర్ ఒక్క రైతుబంధు అమలు చేసి అన్ని పథకాలు నిలిపివేశారు. పంట నష్ట పరిహారం, వ్యవసాయ పరికరాలకు సబ్సిడీ ఆపేశారు. ఈ ప్రభుత్వం రైతు భరోసాతోపాటు గతంలోని పథకాలను అమలు చేస్తోంది. బీఆర్ఎస్ ఎందుకు ఓడిపోయిందో.. పోస్టుమార్టం చేసుకోవట్లేదు. ఆ పార్టీ నేతలు అహంకార ధోరణిలో ఇంకా ప్రజలనే తప్పుపడుతున్నారని ఆది శ్రీనివాస్ విమర్శించారు. చేసిన తప్పులను కెసిఆర్ కూతరు కవితే బయట పెట్టారని అన్నారు. కాళేశ్వరం సహా అనేక విషయాల్లో సంధించిన ప్రశ్నలకు కెసిఆర్ సమాధానం చెప్పివుంటే హుందాగా ఉండేదని అన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెంపు

### - దేశవ్యాప్తంగా కొరతపై పుకార్లు
### - పుకార్లను ఖండించిన కేంద్రం
### - అలాంటి ఆలోచన లేదని స్పష్టీకరణ

నేడు బెంగాల్ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారంటూ వస్తున్న పుకరా÷-లను కేంద్రం తోసిపుచ్చింది. అయితే అలాంటిదేమీ లేదని వినియోగదారులకు హామీ ఇచ్చింది. పశ్చిమబెంగాల్ పోలింగ్ ఈనెల 29న పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయంటూ వస్తున్న ఊహాగానాలను కేంద్రం కొట్టివేసింది. అలాంటి ఆలోచన ఏదీ లేదని వివరణ ఇచ్చింది. పశ్చిమాసియాలో ఘర్షణలతో గత రెండు నెలలుగా క్రూడాయిల్ ధరలు 50 శాతం పెరిగాయి. అయినప్పటికే రికార్డు స్థాయిలో గత నాలుగేళ్లుగా రిటైల్ పెట్రోల్, డిజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా చమురు ఉత్పత్తి ధరలు, పంప్ ధరల మధ్య వ్యత్యాసం పెరిగింది. దీంతో ఇంధనం రిటైలర్లు ప్రతిరోజూ రూ.2,400 కోట్ల మేర నష్టాలను చవిచూస్తున్నారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారంతో పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పూర్తికాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం అనివార్యమని బలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

దీనిపై పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ మాట్లాడుతూ, పెట్రోలో, డీజిల్ ధరలు పెంచే ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో 'ప్యానిక్ బైయింగ్' జరుగుతున్నట్టు తెలుస్తోందని, ఆయా ప్రాంతాల్లో పరిస్థితి గురించి రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామని, రిటైల్ ఔట్‌లెట్స్‌ను మానిటర్ చేస్తున్నామని, అవసరమైన సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, స్టాక్ అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఎలాంటి డ్రైఔట్‌లు లేవని చెప్పారు. 'తగినన్ని ఎల్‌పీజీ, పెట్రోల్, డీజిల్ సరఫరాలు మావద్ద ఉన్నయి. ధరలు కూడా నిలకడగా ఉన్నాయి. రేట్లలో ఎలాంటి పెరుగుదల లేదు' అని వివరించారు. వదంతులు నమ్మవద్దని కోరారు.

## వివాదంలో అషురెడ్డి వ్యవహారం

### - పెళ్లిపేరుతో ధర్మేంద్ర నుంచి రూ. 9.83 కోట్లు వసూళ్లు
### - ధర్మేంద్ర కుటుంబం ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు
### - హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన అషురెడ్డి

బిగ్ బాస్ ఫేమ్, ప్రముఖ సినీనటి అషురెడ్డి చుట్టూ వివాదాలు ముదురుతున్నాయి. పెళ్లి పేరుతో తనను, తన కుటుంబాన్ని నమ్మించి దాదాపు రూ. 9.83 కోట్లు మోసం చేసిందంటూ బాధితుడు ధర్మేంద్ర కుటుంబం ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఆమెపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ అషురెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బాధితుడు ధర్మేంద్ర తండ్రి సత్యనారాయణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఈ కేసులోని ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి. అషురెడ్డి, ధర్మేంద్ర వివాహం చేసుకోవాలని అనుకున్నారని వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ప్రముఖ జ్యోతిష్కుడు వేణుస్వామి వద్దకు వెళ్లి ఇరు కుటుంబాలు జాతకాలు కూడా చూపించాయని ప్రచారం జరుగుతోంది. పెళ్లి సాకుతో అషురెడ్డి తన వద్ద నుంచి సుమారు రూ. 9.83 కోట్లు వసూలు చేసిందని ధర్మేంద్ర ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, ఆమె సోదరి దివ్యారెడ్డికి కూడా రూ. 50 లక్షలు ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పెళ్లికి అన్ని సిద్ధమవుతున్న తరుణంలో అషురెడ్డి అకస్మాత్తుగా ధర్మేంద్రను వివాహం చేసుకోవడానికి నిరాకరించినట్లు సమాచారం. అషురెడ్డి తనను మానసికంగా, ఆర్థికంగా వేధించిందని బాధితుడు ధర్మేంద్ర పేర్కొన్నారు. అషురెడ్డి అవసరాల కోసం తాను పలు బ్యాంకుల నుంచి లోన్‌లు తీసుకుని మరీ ఖర్చు చేశానని తెలిపారు. ఇప్పుడు ఆ లోన్‌లు తీర్చలేక ఇబ్బంది పడుతున్నానని ధర్మేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే, తనపై తిరిగి కేసు పెడతానని లేదా ఆత్మహత్య చేసుకుంటానని అషురెడ్డి బెదిరిస్తోందని ఆయన ఫిర్యాదులో తెలిపారు. తన బాయ్‌ఫ్రెండ్ జయంత్‌తో కలిసి అషురెడ్డి ఈ డ్రామా ఆడిందని, తనను మోసం చేసిందని బాధితుడు వాపోతున్నారు.

# బెంగాల్ ఎన్నికల కురుక్షేత్రం

## కుహనా లౌకికవాదం నుండి జాతీయ భావం వైపు

### నువ్వా-నేనా అంటున్న తృణమూల్, బీజేపీ

శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్

ఈరోజు ఏప్రిల్ 29న పశ్చిమ బెంగాల్ 2026 అసెంబ్లీ ఎన్నికలకు రెండవ దశ, చివరి దశ పోలింగ్ జరుగుతున్నది.

**» పశ్చిమ బెంగాల్‌లో దశాబ్దాల నుండి హిందుత్వ రాజకీయాలు బలహీనపడటానికి ప్రధానంగా వామపక్ష భావజాలం, సెక్యులరిజం కారణమనుకోవచు**

బెంగాలీ ఉప-జాతీయత (Bengali sub-nationalism) వంటి అంశం కూడా కారణం.భారత స్వాతంత్రం తరువాత పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో హిందుత్వ ప్రభావాన్ని తగ్గించిన ముఖ్య సిద్ధాంతాలు మరియు పరిణామాలు

**» వామపక్ష భావజాలం మరియు వర్గ పోరాటం** కమ్యూనిస్ట్ పార్టీలు (CPI, CPM) బెంగాల్‌లో రాజకీయాలను మతం ప్రాతిపదికన కాకుండా 'తరగతి' (Class) ప్రాతిపదికన వర్గీకరించాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కమ్యూనిజం బలమైన ప్రభావాన్ని చూపింది.

**» భారతదేశ మత ప్రాతిపదికన విడిపోయినప్పటికీ.. మతపరమైన విభజనల కంటే పేద-ధనిక, యజమాని-కార్మికుడు అనే అంశాలకే కమ్యూనిస్టులు ప్రాధాన్యతనిచ్చారు.**

**» భూసంస్కరణలు**
వామపక్ష ప్రభుత్వం చేపట్టిన భూసంస్కరణలు మరియు 'ఆపరేషన్ బర్గా' వంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లోని హిందూ మరియు ముస్లిం పేదలను తమ వైపు తిప్పుకున్నాయి.దీనివల్ల మతపరమైన సమీకరణలకు అవకాశం లేకుండా పోయింది.

**» బెంగాలీ సాంస్కృతిక గుర్తింపు**
Sub-nationalism భావజాలంతో భాష మరియు సంస్కృతితో బెంగాలీ ప్రజలలో తమ భాష మరియు సంస్కృతి పట్ల మక్కువ పెంచారు. మతపరమైన గుర్తింపు కంటే ఈ బెంగాలీ సాంస్కృతిక గుర్తింపు ఎక్కువగా ఉండేది.19వ శతాబ్దపు బెంగాల్ పునరుజ్జీవనం (Renaissance) అందించిన ఉదారవాద భావాలు హిందూ మత ప్రభావాన్ని అడ్డుకున్నాయి.

**» భిన్నత్వంలో ఏకత్వం**
రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద వంటి వారు ప్రవచించి ప్రచారం చేసిన 'సార్వత్రిక మానవతావాదం' కూడా బెంగాలీ రాజకీయాల్లో సెక్యులర్ పునాదులను బలపరిచింది.

**» శరణార్థుల రాజకీయాలు**
దేశ విభజన తర్వాత తూర్పు బెంగాల్ .. ప్రస్తుత బంగ్లాదేశ్ నుండి వచ్చిన హిందూ శరణార్థులు ప్రారంభంలో బలమైన మతపరమైన భావనలతో ఉండేవారు.
కమ్యూనిస్టులు వారి సమస్యలను (నివాసం, ఉపాధి) పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. దీనివల్ల వారు హిందూ ధార్మిక భావాల కంటే. కాకుండా కమ్యూనిస్ట్ పార్టీల భౌతిక భావాల వైపు ప్రజలు మొగ్గు చూపారు.

**» బలమైన సెక్యులర్ రాజకీయ పార్టీలు**
కాంగ్రెస్, వామ పక్షాల తర్వాత వచ్చిన తృణమూల్ కాంగ్రెస్ (TMC) కూడా సెక్యులరిజం మరియు మైనారిటీల మద్దతుపై ఆధారపడి ముస్లిం ఓటు బ్యాంకు వైపు మొగ్గు చూపాయి. మైనారిటీలను ఓటు బ్యాంకుగా చూస్తూనే, బెంగాలీ ప్రాంతీయవాదాన్ని ఒక అస్త్రంగా ఉపయోగించి హిందుత్వ రాజకీయాలను 'బయటివారి సిద్ధాంతం'గా చిత్రించాయి.

**» పరిణామాలు**
సుమారు 34 ఏళ్ల వామపక్ష పాలనలో మతపరమైన ఉత్సవాలు రాజకీయాలకు దూరంగా ఉండేవి.సుదీర్ఘ కాలం, హిందూ ఓటు బ్యాంకు కు దూరంగా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు బహిరంగంగా మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనడంపై పరిమితులు ఉండేవి.

**» ఇటీవలి మార్పులు**
అయితే, గత దశాబ్ద కాలంలో ముస్లిం సంతుష్టీకరణ appeasement ఆరోపణలు మరియు హిందూ ఓటర్లలో కలిగిన అభద్రతా భావం వల్ల ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో హిందుత్వ భావజాలం తిరిగి పుంజుకుంటున్నట్లు The India Forum మరియు The Caravan వంటి విశ్లేషణలు పేర్కొంటున్నాయి.

**» గంప గుత్త ఓటు బ్యాంకుగా మారిన ముస్లింల ఓట్ల కొరకు మైనారిటీ సంతుష్టీకరణ ఒక రాజకీయ పాలసీగా మారిపోయింది. దీనితో మెల్లమెల్లగా బెంగాల్లో మతపరమైన జనాభా నిష్పత్తి మారిపోయింది. దాదాపు 90 నుండి 100 నియోజకవర్గాల్లో ముస్లింల యొక్క ప్రాబల్యం పెరిగిపోయింది.చివరికి హిందువులు అభద్రతాభావంతో భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి నెలకొన్నది. హిందువుల పట్ల వివక్ష జరుగుతున్నది అన్న భావం బలపడింది. దీనివల్ల హిందువులందరూ ఒక ఓటు బ్యాంకుగా పోలరైజ్ అవుతూ వచ్చార్నుల**

**» పశ్చిమ బెంగాల్‌లో గత దశాబ్ద కాలంలో భారతీయ జనతా పార్టీ (BJP) ఒక స్వల్ప ఓటు శాతం ఉన్న పార్టీ నుండి ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగింది**
ఈ కీలక పరిణామాలు బిజెపి ఎదుగుదలకు తోడ్పడ్డాయి.

**» ఓట్ల శాతం మరియు సీట్ల పెరుగుదల**
**» చారిత్రాత్మక పెరుగుదల..2011 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 4% ఓట్లు పొందిన బిజెపి, 2021 నాటికి సుమారు 38% ఓట్లతో 77 స్థానాలను కైవసం చేసుకుని రాష్ట్రంలో రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించింది**

**» 2019 లోక్‌సభ ఎన్నికల్లో 18 స్థానాలను గెలుచుకోవడం ద్వారా బిజెపి తన సత్తా చాటింది అయితే, 2024 లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సంఖ్య 12కు తగ్గినా బిజెపి తన ఓట్ల శాతాన్ని గణనీయంగా కాపాడుకోగలిగింది.**
**» హిందువుల పట్ల వివక్షతో ఏర్పడిన రాజకీయ శూన్యతను బిజెపి భర్తీ చేసింది**
**» వామపక్షాలు మరియు కాంగ్రెస్ బలహీనపడటం.. సిపిఎం (CPM) మరియు కాంగ్రెస్ పార్టీల ఓటర్లు క్రమంగా బిజెపి వైపు మొగ్గు చూపడం ఆ పార్టీకి కలిసొచ్చింది**
**» ముఖ్యంగా వామపక్షాల సాంప్రదాయ ఓటు బ్యాంకు బిజెపికి బదిలీ అవ్వడం కీలక మార్పు**
**» బిజెపిప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది తృణమూల్ కాంగ్రెస్ (TMC) కు ఏకైక రాష్ట్రస్థాయి సవాలుదారుగా బిజెపి నిలిచింది.**

**» సామాజిక సమీకరణలు**
**కుహనా సెక్యులర్ పార్టీల ముస్లిం సంతుష్టీకరణను (appeasement) అస్త్రంగా చేసుకుని నిమ్న వర్గాలు, గిరిజనులు మరియు పట్టణ ప్రాంత హిందూ ఓటర్లను, ఉన్నత వర్గాలను బిజెపి ఏకం చేయగలిగింది**




**» RSS విస్తరణ**
ఫస్ట్ బెంగాల్ లోని మారుమూలలలో క్షేత్రస్థాయిలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) శాఖలు 2026 నాటికి అదనంగా 5000 పైగా పెరగడం బిజెపికి బలమైన పునాదిని అందించింది.

**» కీలక సమస్యలే బిజెపి ప్రచార అస్త్రాలు**
**» ప్రభుత్వ అవినీతి, 'సిండికేట్ రాజ్' మరియు నిరుద్యోగం వంటి అంశాలను ప్రధాన ప్రచార అస్త్రాలుగా బిజెపి ప్రజల్లోకి బలంగా వెళ్ళింది**

**» కేంద్ర పథకాల అమలు**
**» ఆయుష్మాన్ భారత్ వంటి కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేయకపోవడాన్ని బిజెపి ఎత్తిచూపుతూ ప్రజల్లోకి వెళ్ళింది**

**» అసెంబ్లీ ఎన్నికలతో అధికారం దిశగా**
**» ఏప్రిల్ 2026లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మొదటి దశ పోలింగ్ తర్వాత బిజెపి మెజారిటీ స్థానాలను సాధిస్తుందని ఆ పార్టీ అగ్రనేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు**

**» మహిళా ఓటర్ల ఆదరణ కొరకు**
**» మహిళా సంక్షేమం మరియు భద్రతపై బిజెపి ప్రత్యేక దృష్టి సారించి, టీఎంసీ యొక్క 'లక్ష్మీర్ భండార్' వంటి పథకాలకు పోటీగా కొత్త హామీలను ప్రకటించింది**

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో బిజెపి ఎదుగుదల మరియు ప్రస్తుత పరిస్థితులపై మరిన్ని విశ్లేషణలు ఇక్కడ చూడవచ్చు:పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న 2026 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సరళిని బిజెపి మార్చింది.
**» పశ్చిమ బెంగాల్ లో కమ్యూనిస్టులు అధికారం కొరకు హింసా రాజకీయాలను ప్రవేశపెట్టారు. తృణమూల్ కాంగ్రెస్ కూడా ఎన్నికల్లో కమ్యూనిస్టులను మించిన హింసను ప్రవేశపెట్టింది**

**» ఐ ప్యాక్ అనే ఒక ఎన్నికల నిర్వహణ సంస్థను ఏర్పరిచి, ఉద్యోగస్తుల మాదిరిగా రౌడీలను గుండాలను నియమించుకొని పోలింగ్ బూతులలో రెగ్గింగ్ కొరకు బూత్ క్యాప్చర్ కొరకు ఒక వ్యవస్థీకృత అప్రజాస్వామిక ముఠాను, హంతక ముఠాలను తృణమూల్ కాంగ్రెస్ ఏర్పరచుకున్నది**

కమ్యూనిస్టుల బలమైన హింసాత్మక ముఠాలతో విసిగి వేసారిన బెంగాల్ ప్రజలకు, తృణమూల్ కాంగ్రెస్ ఒక ప్రత్యామ్నాయ హింసాత్మక ముఠాగా దర్శనమిచ్చింది. ఒక రాక్షసుడిని తప్పించడానికి బెంగాల్ ప్రజలు ఇంకొక రాక్షసుడిని తల పైన పెట్టుకున్నారు.
**» ప్రభుత్వ ప్రాపకంతో చెలరేగిన ఈ ముఠాలు మమతా బెనర్జీకి సమాంతరంగా ప్రభావం చూపే పాలన వర్గంగా మారిపోయాయి**

ఐపీఎల్ యొక్క ఆర్థిక విషయాలపై వచ్చిన ఫిర్యాదులతో ఈడి కోల్కత్తా కార్యాలయం పై దాడి చేస్తే స్వయంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వచ్చి అక్కడ ఉన్న సమాచారాన్ని నిక్షిప్తం చేసిన పెన్ డ్రైవ్ లను రికార్డులను చంకలో పెట్టుకొని అల్లరి అల్లరి చేసింది. ప్రభుత్వ అధికారుల పనితీరుకు అడ్డం పడింది.ఈ విషయంపై కలకత్తా హైకోర్టు దేశ సుప్రీంకోర్టు తృణమూల్ కాంగ్రెస్ కు, మమతా ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది.
**» పశ్చిమ బెంగాల్ రాష్ట్ర పోలీసులను కాదని.. కేంద్ర బలగాలను ఎన్నికల నిర్వహణకు రక్షణ కొరకు నియమించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది**

కలకత్తా హైకోర్టు సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వము రక్షణ బలగాలను ఎన్నికల నిర్వహణ కొరకు పకడ్బందీగా ఉపయోగించండి.

**» దీనితో ఐప్యా క్ సంస్థ ద్వారా బయటపడ్డ ఎనిమిది వందల గుండ ఉద్యోగులను కేంద్ర రక్షణ బలగాలు అదుపులోకి తీసుకున్నాయి**

మొదటి దశ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రోజున బూత్ క్యాప్చర్ చేయడానికి ప్రయత్నించిన తృణమూల్ కాంగ్రెస్ గుండాలకు రక్షణ బలగాలు తగిన బుద్ధి చెప్పాయి.

**» నిన్న గాక మొన్న మమత బెనర్జీ పోటీ చేస్తున్న భవానీపూర్ నియోజకవర్గంలో 100 బాంబులు పట్టుబడ్డాయి. నమస్తే బెనర్జీకి విశ్వాసపాత్రుడైన కార్యకర్త ఇంట్లో ఇలా మారణాయుధాలు దొరకడం తో బెంగాల్లో ఎంతటి భయానక స్థితి రాజ్యమేలుతున్నదో తెలిసిపోతుంది**

ఎన్నికల తర్వాత కేంద్ర రక్షణ బలగాలను ఢిల్లీ వరకు తరిమి కొడతామని తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి ఏకంగా రక్షణ బలగాల క్యాంపుకు వచ్చి బెదిరించిన వీడియోలు వైరల్ అయ్యాయి సంచలన సృష్టించాయి.రుణములు కాంగ్రెస్ వేలాది పోలింగ్ బూత్లలో తమ కిరాయి గుండాలు లేదా ఉద్యోగులుగా పనిచేస్తున్నటువంటి హింసాత్మక ముఠాలు ఓట్లను గంపగుత్తగా వేసుకోవడం గెలవడం అనేది ఎన్నికల రణనీతిగా మార్చుకున్నాయి. 2021 ఎన్నికల్లో రెండవ పార్టీగా బిజెపి అవతరించినప్పటికీ, రుణములు కాంగ్రెస్ యొక్క ఈ రహస్య హింసాత్మక ఆపరేషన్ ను అడ్డుకోలేకపోయింది.
కానీ ఇప్పుడు బిజెపి బహుముఖ దాడితో రుణమూలుకు చెక్ పెట్టిందన్న వార్తలు వినిపిస్తున్నాయి.
కమ్యూనిస్టుల రుణములు కాంగ్రెస్ లాగా కాకుండా బిజెపి పూర్తిగా ప్రజాస్వామిక పద్ధతిలోనే హింసాత్మక ముఠాలకు తగిన జవాబు ఇస్తున్నది.
ప్రజలు కూడా ఎక్కడికక్కడ ఈ గుండాల భరతం పడుతున్నారు.
మహిళలు కూడా కొంగు బిగించి గూండాలను తరిమి కొట్టిన సీన్లు మనం చూసాము.

**» మమతా బెనర్జీ 15 ఏళ్ల పాలనలో అమలు చేసిన హింసకు ప్రజలు ప్రతి హింస చేస్తున్నారు**

బిజెపి ఆక్రమక ఎన్నికల పనితీరుతో, చట్టబద్ధమైన పోరాటంతో, ప్రజా పోరాటంతో పశ్చిమ బెంగాల్ ప్రజలకు బిజెపి ఇప్పుడు ఒక ఆశా కిరణంగా కనిపిస్తున్నది.

**» అమ్ముడుపోయే ఎన్నికల విశ్లేషకులకు ఈ లోతైన విషయాలు అర్థం కావు. వాళ్లు అర్థం చేసుకునే ప్రయత్నం చేయరు**

**ఓ2021 ఎన్నికల్లో బిజెపి నాయకుడిగా ఎదిగిన సుబేందు అధికారిని అతని సీట్లోనే ఓడించడానికి మమత బెనర్జీ నందిగ్రామ్ నియోజకవర్గంలో పోటీ చేసింది, సుబేందు అధికారి చేతిలో ఓడిపోయింది**
మమతా బెనర్జీ ఓడిపోయినప్పటికీ తన పార్టీ తృణమూల్ కాంగ్రెస్ కు వచ్చిన మెజారిటీతో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మమతా బెనర్జీ భవానీ పూర్ అనే నియోజకవర్గం నుంచి 38 కల్లో గెలిచి ఐదేళ్ల పాలన పూర్తి చేసుకున్నద్ని

**» మమతా బెనర్జీ వీధి పోరాటాలకు పేరుగాంచిన రాజకీయ నేత. అటువంటి మమతా బెనర్జీని ఈసారి బిజెపి నాయకుల వీధి పోరాటాలు వనికించాయి**

**» కానీ ఇప్పుడు సీన్ మారింది**
ఈ ఎన్నికల్లో మమతా బెనర్జీ పోటీ చేస్తున్న భవానిపూర్ నుంచి బిజెపి నాయకుడు సురేందు అధికారి కూడా పోటీ చేస్తున్నాడు.
ప్రత్యర్థుల పై దూకుడుగా దాడి చేసే మమతా బెనర్జీకి ఈసారి 360 డిగ్రీలలో బిజెపి ఉచ్చు బిగించింది.భవానిపూర్ నుండి పోటీ చేస్తున్న మమతా బెనర్జీ ఈసారి భయపడుతున్నది. భవానీపూర్ ల మమతా బెనర్జీ ఓడిపోతున్నదని వార్తలు వస్తున్నాయి.ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాస్వామిక పద్ధతులతో ఓట్ల రాజకీయాలను ప్రభావితం చేసి ఏర్పాటు చేస్తున్న అక్రమ ప్రభుత్వాలను "అశ్వద్ధామతః" అనే నీదితో ఎదురుకోవాల్సిందే.కమ్యూనిస్టుల కాలం నుండి మమతా బెనర్జీ వరకు కొనసాగుతున్న దుర్నీతి రౌడీ హింస మతోన్మాద రాజకీయాలకు చరమగీతం పాడాల్సిందే.
**» కచ్చితంగా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రౌడీ రాజకీయాలకు చరమగీతం పాడతామని బిజెపి బహిరంగంగా తొడగొట్టి సవాల్ విసురుతున్నది**

**» గూండా బగావ్ .. బెంగాల్ బచావ్**
అంటూ సూటిగా ధైర్యంగా గొంతు ఎత్తి బిజెపి ఇస్తున్న నినాదం ప్రజల్లో ఒక విశ్వాసాన్ని కలిగించింది.కమ్యూనిస్టులు రుణములు కాంగ్రెస్ కలిసి కొనసాగించిన అరాచక పాలనకు బిజెపి అంతం పలుకుతుందని ప్రజల విశ్వసిస్తున్నారు.దానికి ఉదాహరణగా ఈసారి ఎన్నికల్లో మహిళలు పెద్ద ఎత్తున బయటకు వస్తున్నారు.మొన్నటి వరకు తృణమూల్ కాంగ్రెస్ కు వ్యతిరేకంగా తిరగడము అనేది ఊహించని విషయం.కానీ ఇప్పుడు మమతా బెనర్జీ వీధుల్లోకి వస్తే ఆడవాళ్లు ఆమెకు వ్యతిరేకంగా డ్యాన్సులు చేస్తూ నినాదాలు ఇస్తున్నారు.మమతా బెనర్జీ పట్ల రుణమూల్ కాంగ్రెస్ గుండాల పట్ల జనానికి భయం వీడిపోయింది.ఈసారి జరుగుతున్న ప్రచో బెంగాల్ ఎన్నికల సరళిని పసిగట్టడానికి ఈ కులమానము ప్రామాణికం.ఈరోజు త ముగిసే పోలింగ్ తర్వాత మే 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ జరుగుతుంది.
ఇప్పటివరకు వస్తున్న విశ్లేషణలు, ఎన్నికల పరిశీలనలు, ప్రీ పోల్ సర్వేలలోని వాస్తవాలు బయటకు వస్తాయి.
కానీ రాజకీయ గాలిని అంచనా వేసే నిష్పాక్షిక విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం పశ్చిమ బెంగాల్ లో బిజెపి 200 సీట్లతో అఖండ విజయం సాధిస్తుందని చెబుతున్న భవిష్యత్తు అంచనాలు మే 4న తెలిసిపోతాయి.

**భారత్ మాతాకీ జై**

## పెద్దపెల్లి జిల్లాలో -- ప్రముఖ రైతు నల్ల నారాయణరెడ్డి మృతి

▪ తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి కుటుంబన్ని పరామర్శించిన ఈద శంకర్ రెడ్డి, మేడిపల్లి రవీందర్ --

కరపత్రం ప్రతినిధి, పెద్దపల్లి ఏప్రిల్ 28

పెద్దపెల్లి జిల్లా ముత్తారం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తండ్రిగారైన నల్ల నారాయణరెడ్డి మరణించడం గ్రామ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు.నల్ల నారాయణరెడ్డి గ్రామంలో గౌరవనీయ వ్యక్తిగా, సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆయన మరణం గ్రామానికి తీరని లోటుగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో మాజీ ఇరిగేషన్ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ ముత్తారం గ్రామానికి చేరుకుని, నల్ల వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై మృతుడికి నివాళులు అర్పించారు.

## ఖని వన్ టౌన్ ఆధ్వర్యంలో చైల్డ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహణ

కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 28:

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.ఐ.అనూష ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర విద్యార్థుల కోసం 'చైల్డ్ సేఫ్టీ -- డ్రగ్స్‌కు నో చెప్పండి' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, ఆరోగ్యంపై వాటి దుష్ప్రభావాలు, భవిష్యత్ జీవనశైలిపై వాటి ప్రభావం గురించి ఎస్ఐ అనూష వివరంగా తెలియజేశారు. ప్రత్యేకంగా యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాదకద్రవ్యాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదకరమైనవని, విద్యా జీవితం, భవిష్యత్ లక్ష్యాలను నాశనం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి స్నేహితులను ఎంచుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం ఏప్రిల్ 29, 2026

## మూసాపేట్ గ్రామం లో ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి

కరపత్రం ప్రతినిది వెల్దుర్తి మాసాయిపేట ఏప్రిల్ 28



మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం మూసాపేట్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం,జాతర మహోత్సవంలో పాల్గొన్న మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ముఖ్యంగా గౌడ కురాస్తులకు ఆరాధ దైవం అయినటువంటి శ్రీ రేణుక మాత ఎల్లమ్మ దీవెనలు వారికి ఉండాలని ఎల్లమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని కోరుతున్నానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,జిల్లా కార్యదర్శి రవీందర్,నాగులాపల్లి సర్పంచ్ శివకుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాధాకృష్ణ,శ్రీశైలం యాదవ్,కొండి దుర్గేష్,నాగులపల్లి సర్పంచ్ శివకుమార్,లింగం,మెహన్ దాస్,మల్లికార్జున్, రమేష్,శేఖర్ గౌడ్,సాయి శరణ్ గౌడ్,దాడిగే నరేష్,రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కిషోర్ బాలికల తోటి మానహార కరెక్ట్ రమ్మని నిర్వహించిన ఏపిఎం సుభాష్ గౌడ్

కరపత్రం ప్రతినిది వెల్దుర్తి మాసాయిపేట ఏప్రిల్ 28



మెదక్ జిల్లావెల్దుర్తి మండలంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఐపిడిఎస్ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కిషోర్ బాలికల తోటి మానవారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేసిన ఏపీఎం సుభాష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కిషోర్ బాలికల తోటి మన హారం ఎమ్మెస్ కార్యాలయంలో కిశోర్ బాలికలు కు చిన్న వయసు లో తీసుకున్న తప్పు నిర్ణయం జీవితాంతం ప్రభావం (టీనేజ్ ప్రెగ్నెన్సీ) పైనా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింద వారు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఉమ దేవి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, వెల్దుర్తి ఎస్సై రాజు, ఐ సి డి సి ఎస్ సుప్రవేజర్ సంధ్య. వెల్దుర్తి ప్రాథమిక వైద్యశాఖ వైద్యురాలు శిరీష, సిసిఎస్, సుల్తానా, విజయలక్ష్మి,లక్ష్మణ్,స్వప్న, ఎం ఎస్ అధ్యక్షురాలు రూప, ఎం ఎస్ ఏ గీతా ఎంసిఓ గంగాధర్ , అంగన్వాడీ ఉపాధ్యాయురాలు విఓ ఏలు పాల్గొన్నారు అని వారు తెలిపారు

## మున్సిపల్ కార్మికుల ఏకగ్రీవ తీర్మానం -- దొడ్డ సంపత్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకారం

జమ్మికుంట, ఏప్రిల్ 28 కరపత్రం ప్రతినిది



జమ్మికుంట పట్టణంలో మున్సిపల్ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడినాయి. మంగళవారం నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కార్మికులు ఏకగ్రీవంగా తమ కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దొడ్డ సంపత్‌ను కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకోగా, మోతే రమేష్‌ను ఉపాధ్యక్షుడిగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ -- తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన కార్మికులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని, కార్మికుల సమస్యలను నిష్పక్షపాతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో ఎప్పుడూ ముందుండి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో సహకరించిన ప్రతి కార్మికుడికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డరాజు సారయ్య, వడ్లూరి సరోజన, సోఐడి పద్మ, ఉల్లి సరోజ, సంచాల మొగిలి, గుల్లి సమ్మయ్య, వంశీ, కార్మిక నాయకులు కొలుగురి రాజేష్, దొడ్డ రాజేందర్, కవ్వంపల్లి సంపత్, కోరుగోరు తిరుపతి సంపత్, నరేష్, రవి, సుమన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## రామగుండం కార్పొరేషన్ మాల యూత్ అధ్యక్షునిగా కొండ సురేష్

కరపత్రం ప్రతినిది గోదావరిఖని ఏప్రిల్ 28:



మా లసంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ మాల యూత్ అధ్యక్షునిగా కొండ సురేష్ నియమితులయ్యారు. అలాగే మాల సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా బైరిమల్ల దుర్గ ప్రసాద్, యువజన విభాగం కార్పొరేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కొండ సురేష్, సట్టు యుగేందర్, జాయింట్ సెక్రటరీలుగా పీక శ్రీకాంత్, పొనగంటి శశికాంత్, మాలసంఘం కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గుమ్మడి పెద్దలు నియమితులయ్యారు. ఈ నియామక పత్రాలను స్థానిక చౌరస్తాలోని మాల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాల సంఘం రామగుండం కార్పొరేషన్ ఉపాధ్యక్షులు దాసరి రామస్వామి, గౌరవ సలహాదారు పిట్టల వెంకటి, ప్రధాన కార్యదర్శి మర్రి ఐలయ్య, నియోజక వర్గం అధికార ప్రతినిధి మాలెం మధు వారికి అందజేశారు. అనంతరం నూతనంగా నియమితులైన సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతలను సంఘం నియమ నిబంధనలకు లోబడి జాతి అభివృద్ధికి ఐక్యతకు కృషి చేస్తామని, అలాగే తమ నియామకాలకు సహకరించిన కులసంఘం నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రతినిధులు నూకల మొండి, బక్కి కిషన్, కడమండ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానంలో దందా రాజ్యం... భక్తుల సేవలే మాయ!

- అధికారుల నిర్లక్ష్యానికి హద్దుల్లేవు --
- ఇల్లందకుంటలో హనుమాన్ భక్తుల ఆగ్రహం





కరపత్రం ప్రతినిది ఇల్లందకుంట ఏప్రిల్ 28

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంటలోని అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అధికారుల నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు తీవ్ర స్థాయికి చేరుకుని భక్తుల ఆగ్రహాన్ని రగిలించాయి. భక్తి, విశ్వాసాల పేరుతో నడవాల్సిన దేవస్థానం... అధికారుల నిర్లక్ష్యంతో దందా కేంద్రంగా మారిందని హనుమాన్ భక్తులు మండిపడ్డారు.
"దేవాలయం సేవల కోసమేనా? లేక వసూళ్ల కోసమేనా?" అంటూ అధికారులపై ఘాటుగా ప్రశ్నలు సంధించారు. భక్తులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా, తాగునీటి వంటి ప్రాథమిక అవసరాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అదనపు బిల్లులు చూపిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, "భక్తుల డబ్బు ఎక్కడికి పోతుంది?" అని నిలదీశారు.
దేవస్థానంలో జరుగుతున్న అవ్యవస్థలపై ఉన్నతాధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించిన భక్తులు, వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "భక్తుల విశ్వాసంతో ఆటలు ఆడితే ఊరుకోము" అంటూ హెచ్చరించారు.
ఈ నేపథ్యంలో హనుమాన్ భక్తులు ఇల్లందకుంట చౌరస్తాలో రోడ్డుమీదకు దిగి నిరసన చేపట్టారు. రోడ్డుపై కూర్చొని నినాదాలు చేస్తూ అధికారుల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని భక్తులతో చర్చలు జరిపి శాంతింపజేశారు.
సమస్యలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో భక్తులు తాత్కాలికంగా నిరసన విరమించినా... "చర్యలు కనిపించకపోతే మరింత పెద్ద స్థాయిలో ఉద్యమం చేస్తాం" అంటూ హెచ్చరించడం గమనార్హం.

# మున్సిపల్ ఉద్యోగులపై జరిగిన అసాంఘిక చర్య పై తగిన చర్యలు తీసుకోవాలి--ఉద్యోగుల జేఏసీ

కరపత్రం ప్రతినిది కరీంనగర్ ఏప్రిల్ 28



మున్సిపల్ ఉద్యోగులపై జరిగిన అసాంఘిక చర్యను నిరసిస్తూ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ సందర్భంగా జేఏసీ నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి ,మడిపెల్లి కాళీ చరణ్ మాట్లాడుతూ, మాజీ కార్పొరేటర్ గుగ్గిళ్ళ రమేష్ విధుల్లో ఉన్న మున్సిపల్ ఉద్యోగులపై దుర్భాషలాడుతూ, తన అసభ్య పదజాలంతో అవమానకరంగా ప్రవర్తించడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు.
మున్సిపల్ ఉద్యోగులు ఎల్లప్పుడూ ప్రభుత్వ ఆదేశాలు, చట్టాలు , నియమావళి మేరకు తమ విధులను నిర్వర్తిస్తారని, ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఎటువంటి చర్యలను చేపట్టరని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి తమ అభీష్టం మేరకు వ్యవహరించాలంటూ ఉద్యోగులపై ఒత్తిడి తేవడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో అనుచితమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో, ఉద్యోగుల జేఏసీ తరఫున మాజీ కార్పొరేటర్ గుగ్గిళ్ళ రమేష్ మున్సిపల్ ఉద్యోగులకు బహిరంగంగా, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.
స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో అసిస్టెంట్ కమిషనర్ సువార్త కి జేఏసీ నాయకులు వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం మేయర్ తో ఫోన్ ద్వారా సమాచారం ఇస్తు వారితో మాట్లాడి మొత్తం విషయాన్ని కూలంకషంగా వివరించగా, మేయర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.
ఈ వ్యవహారాన్ని అత్యంత కీలకమైన విషయంగా పరిగణించి, గుగ్గిళ్ళ రమేష్ మున్సిపల్ ఉద్యోగులకు బేషరతుగా క్షమాపణ చెప్పించవలసిందిగా, అలాగే భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ ఉద్యోగులకు తగిన రక్షణ, భరోసా కల్పించవలసిందిగా ఉద్యోగుల జేఏసీ వినమ్రంగా కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ,గెస్ట్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు , ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్, కార్యదర్శి డాక్టర్ అరవింద్ రెడ్డి ,కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మేందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంతరావు, రూరల్ అధ్యక్షుడు కోడూరి వాస్తవి గౌడ్, కార్యదర్శి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి ,కార్యదర్శి శంకర్, మున్సిపల్ ఉద్యోగులు సునీల్ ,శ్యామ్ ,నరసయ్య ,నాయకులు అభినయ్ రెడ్డి ,రామ్మోహన్, లవ కుమార్ ,కరుణాకర్ ,రాజేష్ ,ఉద్యోగులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ దాడి ఘటనపై తీవ్ర నిరసన

# సానిటరీ ఇన్స్పెక్టర్‌పై దాడి అమానుషం

- ప్రజాసేవకులపై దాడులు అంగీకారయోగ్యం కావు -- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- న్యాయం జరగకపోతే ఉద్యమాలు తీవ్రం -- మహిళా కాంగ్రెస్ నేత రేణుక-శివకుమార్ గౌడ్ హెచ్చరిక



కరపత్రం ప్రతినిది జమ్మికుంట : ఏప్రిల్ 28

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధి నిర్వహణలో ఉన్న సానిటరీ ఇన్స్పెక్టర్‌పై జరిగిన దాడి ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ ఘటనను ఖండిస్తూ పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక-శివకుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు నిత్యసేవలు అందించే మున్సిపల్ అధికారులు మరియు కార్మికులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అలాంటి సేవా దృక్పథంతో పనిచేస్తున్న సిబ్బందిపై వ్యక్తిగత ప్రభావం లేదా అధికార దుర్వినియోగంతో దాడులు చేయడం అత్యంత అనుచితమని పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేటర్ భర్త ద్వారా సానిటరీ ఇన్స్పెక్టర్‌పై దాడి జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఇది చట్టపరంగా కూడా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు కొనసాగితే ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వర్తించడంలో భయాందోళనలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.
ప్రత్యేకంగా ప్రజాప్రతినిధులతో సంబంధం ఉన్న వ్యక్తుల నుంచే ఇలాంటి ప్రవర్తన రావడం మరింత బాధాకరమని, ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వారు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం పూర్తిగా ఖండనీయమని అన్నారు. అందువల్ల ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేశారు. అలాగే, మున్సిపల్ సిబ్బందికి భద్రత కల్పించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్య పద్ధతుల్లో మరింతగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా సరఫరా -- మున్సిపల్ చైర్మన్ కఠిన ఆదేశాలు

- మిషన్ భగీరథ అధికారులతో ప్రత్యేక సమావేశం -- పట్టణ ప్రజలకు నిరంతర నీటి హామీ
- ప్రతి ఇంటికీ తాగునీరు చేరేలా చర్యలు -- లోపాలపై వెంటనే స్పందించాలి



కరపత్రం ప్రతినిది జమ్మికుంట ఏప్రిల్ 28

జమ్మికుంట : ఎండాకాలం నేపథ్యంలో పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా నిరంతరంగా, ఎలాంటి అంతరాయం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ స్పష్టం చేశారు. మిషన్ భగీరథ డివిజనల్ ఇంజనీర్ (డి.ఇ)తో ప్రత్యేక సమావేశం నిర్వహించి, నీటి సరఫరా పరిస్థితిపై సమగ్రంగా సమీక్షించారు.
ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎండాకాలంలో నీటి అవసరం అధికంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమన్నారు. పట్టణంలోని ప్రతి కాలనీ, ప్రతి వార్డుకు సమానంగా తాగునీరు అందేలా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.
నీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే గుర్తించి పరిష్కరించాలని, పైప్‌లైన్ లీకేజీలు, మోటార్ సమస్యలు, నిల్వ ట్యాంకుల నిర్వహణ వంటి అంశాలను నిర్లక్ష్యం చేయకుండా పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే అదనపు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని కూడా పేర్కొన్నారు.
మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని చైర్మన్ హితవు పలికారు. ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా తీసుకుని పనిచేయాలని ఆయన అన్నారు.
ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, మిషన్ భగీరథ ఏఈ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకటో తేదీన జీతాలు రావడం లేదు

# ఎమ్మెల్యేకు అంగన్‌వాడీల స్పష్టీకరణ

కాంగ్రెస్ ప్రజాపాలన అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రూనాయక్ పేర్కొన్నారు. దీంతో అక్కడే ఉన్న అంగన్‌వాడీలు 'అయ్యో సార్ మాకు ఒకటో తేదీన జీతాలు రావడంలేదు' అని ముక్తకంఠంతో ఎమ్మెల్యే ప్రసంగానికి అడ్డుతగిలారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని రైతువేదికలో కల్యాణలక్ష్మి చెక్కులు, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. రామచంద్రూనాయక్ మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని తెలిపారు. దీంతో అక్కడే ఉన్న అంగన్‌వాడీ కలుగజేసుకొని 'సార్ మాకు మాత్రం జీతాలు రావడం లేదు' అని ప్రసంగానికి అడ్డుతగిలారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టిలో జీతాలు పెంచాలనే అంశం ఉందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పగా.. 'సార్ మాకు పోయిన నెల జీతం రూ.13,650 ఇప్పటి వరకు రాలేదు' అని అంగన్‌వాడీలు గుసగుసలాడారు.